## అడల్ట్స్ ఓన్లీ కథ

# మల్లెలు-మరువాలు

సిటీలో పగలు ఫాస్ట్ లైఫూ, రాత్రులు నైట్‌లైఫునకూ దేని కదే విలక్షణం. అర్ధరాత్రి కావస్తోంది. పబ్‌లూ, పార్టీల జనాలతో నైట్‌లైఫ్ ఫుల్ స్వింగ్‌లో వుంది.

బార్‌లోంచి బయటకు వచ్చాడు గౌతమ్. బ్లూమూన్‌కోసారి బీర్ వాసన చూసే అతనికి, ఆరోజు బారే విలాసం అయింది. కారు లేనందున కాలినడకనే వచ్చాడు.

అకాల మేఘాలు ఎదురుచూడని చుట్టంలా ఆకాశంలో తారట్లాడడంతో ఏ క్షణంలోనైనా వర్షం కురిసేటట్టుంది. రోడ్ల పైన వాహనాలు రాకెట్సులా దూసుకుపోతున్నాయి.

అప్రోచ్ చేసిన క్యాబ్ వాలాలను చేత్తోనే డిస్మిస్ చేసేసి మెల్లగా నడక ఆరంభించాడు గౌతమ్. త్రాగింది నీరులాంటి బీరే అయినా, అతిగా పట్టించడంతో అడుగులు తడబడసాగాయి.

ముప్పయ్యేళ్ళ గౌతమ్ హ్యాండ్సమ్‌గా వుంటాడు. ఓ కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం. ఆరోజు అతని మనసేమీ బాగోలేదు. భార్యమీద అలిగి భానుడికంటే ముందే వీధులకెక్కాడు. మూడ్ బావుండలేదేమో, ఆఫీసుకు వెళ్లకుండా రోజంతా ఎయిమ్‌లేస్‌గా ఎక్కడెక్కడో తిరిగాడు. అర్ధాంగి కాల్స్ అల్లరి పెడుతూంటే సెల్‌కి జోలపాడేసాడు. చీకటిపడేవేళకు బార్‌లో దూరి కసితీరేంతవరకు బీరుకాయల్ని బోరుమనిపించేసాడు. చిల్డ్‌బీర్ కడుపులోపడ్డా అతనిలోని ఉడుకుతున్న రోషం, కసి చల్లబడలేదు. బార్ మూసేసే వేళ కావడంతో బయటపడక తప్పలేదు.

గౌతమ్‌కి ఇంటికి వెళ్లాలనిపించలేదు. తెల్లవార్లూ రోడ్లన్నీ తిరగాలనిపించింది, వర్షపు సూచనలు కనిపిస్తూన్నా సన్నగా గొణుక్కుంటూ నడవసాగాడు. ఒక్కో అడుగే ముందుకు పడుతూంటే, అతని మనసు ఒక్కో అంశాన్నే నెమరువేసుకుంటూ గతంలోకి జారింది.

అందాల ఆరతి తన అర్ధాంగి అయి మూడేళ్లయింది. ఆ మూడేళ్లలోనూ తనకు అమర సుఖాలను అందించింది. ఆనందపు శిఖరాల అంచులకు చేర్చింది. సంతోషపు చెలమలను దోసిళ్లతో తోడిపోస్తూ తన మదిలో మడుగు కట్టేసింది. ఆరతి ప్రేమలో, అనురాగంలో మునకలు వేస్తూ తన ఉనికినే కోల్పోయాడు. ఆమె లాలనలో ఓలలాడుతూ ఈ జగతినే మరిచిపోయాడు. తన పలుకులు, ఆలోచనలు సమస్తమూ ఆరతితో నిండిపోయాయి. లోకంలో తనంతటి అదృష్టవంతుడు మరొకడు వుండడని మురిసిపోయేవాడు.

అయితే- ఆ అనురాగము, ఆనందాల వయస్సు అత్యల్పమన్న చేదునిజం హఠాత్తుగా కట్టెదుట నిలిచి బకాసురుడిలా పకపక నవ్వడంతో నివ్వెరపోయాడు. ఆరతిలో హఠాత్పరిణామం! అందుకు 'వాడే' కారణం!

ఆర్నెల్ల క్రితం అనుకోకుండా తమ జీవితాలలో ప్రవేశించాడు వాడు. వాడి రాక తనకు శాపంగా పరిణమిస్తుందని ఊహించలేకపోయాడు తాను. ఏమాత్రం ఊహించగలిగినా జాగ్రత్త వహించేవాడేమో!

వాడిరాకతో ఆరతి మారిపోయింది. తనను ఇగ్నోర్ చేయడం ఆరంభించింది. అహర్నిశలూ వాడితోటే లోకమయింది ఆమెకు. అది చాలదన్నట్టు,


కథా నిలయం
శ్రీకాకుళం

**తిరుమలశ్రీ**

సందుదొరికితే చాలు- వాడి గురించి తన దగ్గర ఒకటే పొగడ్తలు. చివరికి పడక మంచం మీద కూడా ఛ ఛ! ప్రేమను, కామప్రకోపోక్తులనూ ముదమార పంచుకోవలసిన మధురవేళా వాడి ఊసులే! ఏ మగాడు సహించగలడు. ఏ మగాడు ఓర్చుకోగలడు? రేయి కోసం, కొంగ్రొత్త రుచులకోసం పగలంతా ఆర్తిగా ఎదురుచూస్తూ ఆరాటంతో ఇంటికి చేరుకుంటే- ఝాములు గడుస్తూన్నా పక్కమీదకు రాని ఆరతంటే వొళ్లు మండిపోకుండా ఎలా వుంటుంది. అప్సరసలాంటి ఆరతిని రతికేళిలో జలకాలాడిస్తూ ఆనందాల అంచుల్ని తాకాలని ప్రయత్నిస్తూన్న తరుణంలో - వాడి పిలుపువిని, నాగస్వరం విన్న మిన్నాగులా తన బిగికౌగిట్లోంచి బలవంతంగా బయట పడుతూంటే...ఏ పురుషుడి మనసు కుతకుతలాడదూ?

కారు హారన్‌తో ఉలిక్కిపడి ఆలోచనల్లోంచి బయటపడ్డాడు గౌతమ్. హోండాసిటీ కారొకటి దాదాపు అతన్ని రాసుకుంటూ ప్రక్కనుంచి దూసుకుపోయింది.

అప్పటికే చినుకులు ఆరంభమయ్యాయి. క్రమంగా పెద్దవి కాసాగాయి. అయినా లెక్కచేయలేదతను. కాస్త చినుకుల్లో తడిస్తేనే జలుబు చేస్తుందనీ, జ్వరం వస్తుందనీ తనను వర్షంలోకి వెళ్లనివ్వదు ఆరతి. ఇప్పుడు తనకు ఆమె మీద కసిగా వుంది. అందుకే వర్షంలో బాగా తడవాలనుకున్నాడు. చెదిరిపోయిన ఆలోచనలు రీగ్రూప్ అయ్యాయి.

ముందురోజు రాత్రి ఆరతిని నిలదీసాడు తను. తాను కావాలో, వాడు కావాలో తేల్చుకోమన్నాడు. వాడితోడిదే తన లోకమనీ, వాడితోనే తన భావి జీవితం ముడిపడివుందనీ అంది ఆరతి. అలాగని ఎంత నిర్లజ్జగా, నిర్మొహమాటంగా చెప్పింది!

అంతే! తన అహం దెబ్బతింది. ఆగ్రహం పెల్లుబికింది. చెప్పాపెట్టకుండా ఇంటినుండి వచ్చేసాడు.

శాంట్రో కారొకటి వచ్చి ప్రక్కకు ఆగడంతో, ఆలోచనల్లోంచి బయటపడ్డాడు గౌతమ్. చినుకుల జోరు హెచ్చింది. మనిషి బాగా తడిసిపోయాడు.

''కారెక్కండి'' అంది స్టీరింగ్ ముందున్న అప్సరస.

ఆమెవంక బ్లాంక్‌గా చూసాడు.

''చిటపట చినుకుల స్టేజ్ దాటిపోయింది. దుప్పటి కప్పుకున్నా తడిపి ముద్దచేసే జడివాన అలజడి చేస్తోంది. ఆలోచించకుండా కారెక్కండి'' అందామె మళ్లీ, మందహాసం చేస్తూ.

''థాంక్స్! ఫరవాలేదు'' చిన్నగా గొణిగాడు.

కిల కిల నవ్విందామె. ''మీ వాలకం చూస్తూంటే ఆవిడ మీద అలిగి వీధులు కొలుస్తున్నట్టుంది. పరవాలేదు, కారెక్కండి'' అంటూ అటువైపున్న కారు డోర్ తెరిచింది.

ఆమె రూపం, పలుకులూ మెస్మరైజ్ చేయడంతో ఏమనాలో తెలీలేదు అతనికి. కిమ్మనకుండా అటు తిరిగి వచ్చి కారెక్కాడు. కారు కదిలింది. వారిమధ్య నిశ్శబ్దం ఇరుక్కుని కూర్చుంది.

ఆమె భుజం తనకు తగులుతూంటే, ఆమె తొడలు తన తొడలకు రాసుకుంటూంటే...ఎలాగో వుంది గౌతమ్‌కి. తనను అంటుకుని కూర్చున్న ఆ రమణి తలపులు..ఆమె జడలో నిండుగా ముడుచుకున్న మల్లెలు-మరువాల సువాసనలూ కలగాపులగమై మత్తెక్కిస్తూ అతన్ని ఏవో లోకాలకు తీసుకుపోతున్నాయి. పెదవులపైన చిరునవ్వు లాస్యం చేస్తూంటే మౌనంగా డ్రయివ్ చేస్తోందామె.

ఇరువురి నడుమా మాటలు కరువవ్వడంతో గౌతమ్ మనసు మళ్లీ జారుడు బల్లకు ఎక్కి గతంలోకి చిర్రున జారింది.

మూడేళ్లక్రితపు మాట అది. స్నేహితులతో కలిసి మస్సూరీ వెళ్లాడు తాను. ఆ హిల్ స్టేషన్ అందాలను ఆస్వాదిస్తూంటే ఓ చోట జనంలో హఠాత్తుగా ఓ మెరుపు మెరిసింది. విద్యుల్లతలా ఇలా కనిపించి అలా మాయమయింది.

సెప్టెంబర్ మాసమేమో వీధులన్నీ పర్యాటకులతో రద్దీగా వున్నాయి. ఆ గుంపుల్లో ఎక్కడ అదృశ్యమయిందో మళ్లీ కనిపించలేదామె.

ఆ రాత్రికి మస్సూరీలోనే మకాం చేసి, మర్నాడు కెమ్టీఫాల్స్‌కి బయలుదేరుతాము... అప్పుడే వర్షం అప్పుడే ఎండ..ఆ ఆహ్లాదకర వాతావరణంలో రమణీయ ప్రకృతిని ఆస్వాదిస్తూ ఘాట్‌రోడ్‌మీద డ్రయివ్ ఎంతో ఉల్లాసంగా వుంది.

ఫాల్స్ దగ్గర సందర్శకులతో సందడిగా వుంది. ఎంతో ఎత్తునుంచి వొరవళ్లు పరవళ్లతో క్రిందికి దుముకుతూన్న నీళ్లు మేనికి తగులుతూంటే మంచుగడ్డలతో కొట్టినట్టు వుంది. ఆ జలపాతం క్రింద తనివితీరా స్నానం చేసి, దుస్తులు మార్చుకుని రోడ్డు మీదకు వచ్చారు తాము.

అక్కడ మెరిసింది ఆ మెరుపు మళ్లీ!

ఆ సుందరి ప్రక్కన ఓ ముసలావిడ. వారి సంభాషణను బట్టి వాళ్లూ తెలుగువాళ్లేనని గ్రహించడంతో, ఆనందం కలిగింది తనకు.

ఆమె వంక పరిశీలనగా చూసాడు. మీనాల వంటి కాటుక కన్నులు, అందమైన నాసిక, అమృత కలశాల వంటి అరుణాధరాలు, సొట్టలు పడ్డ పలుచటి చెక్కిళ్లు, నున్నటి కంఠం, చందనము పాల మీగడ రంగరించి పూసినట్లున్న మేనిఛాయ, మరులుగొలిపే ఎద ఎత్తులూ, ఒళ్లు విరుచుకుంటూన్న పరువం..

## ఆయేషా పెళ్లి?

**బాలీవుడ్ యువతార ఆయేషా టకియా త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నదనే వార్త బాలీవుడ్ అంతా గుప్పుమంది. అందుకనే కొత్త సినిమాలేవీ ఒప్పుకోవడం లేదట. అంతేకాదు, పెళ్లికి సంబంధించిన షాపింగులు కూడా తెగ చేస్తోందిట. గత రెండేళ్లుగా తన బాయ్‌ఫ్రెండ్‌గా నలుగురికీ తెలిసిన ఫర్హాన్ ఆజ్మి అనే కుర్రాడితోనే ఆయేషా పెళ్లి జరుగుతుందని సినీజనాలు చెప్పుకుంటున్నారు. అయితే ఈ వార్త గురించి ఆయేషా మాత్రం నోరు మెదపడం లేదు. అంటే అర్థమేంటో?**



.గగనతలంలో వెన్నెల్లు వెదజల్లే జాబిల్లి తునక భావిపైన జారిపడినట్లు.. ఆ అద్భుత సౌందర్యం.. 'ఎ తింగ్ ఆఫ్ బ్యూటీ ఈజ్ ఎ జాయ్ ఫర్ ఎవర్' అన్నది అందుకేనేమో! నా మనసు పరవశంతో నిండిపోయింది.

కల్పించుకుని వారితో మాటలు కలిపాడు తాను. తెలుగువాళ్లనేసరికి ముసలావిడ సంతోషానికి మేర లేకపోయింది. వారిదీ హైదరాబాదేనని చెప్పింది. మనవరాలితో యాత్రలకు వచ్చిందట. ఆ రమణి పేరు ఆరతి అనీ, ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తోందనీ, ఇంకా అవివాహితే అనీ తెలిసింది.

మర్నాడు రుషీకేశ్, హరిద్వార్‌లకు తామంతా కలిసే వెళ్లారు. ఆ ప్రయాణంలో తమ స్నేహం పెరిగింది. బామ్మవాగుడుకాయ అయితే, ఆ భామ మితభాషిణి. తిరుగు ప్రయాణంలో ఢిల్లీలో విడిపోయారు తాము. అడ్రసులు మార్చుకోవడం మాత్రం మరిచిపోలేదు.

హైదరాబాద్ వెళ్లాక తాను ఆరతి ఇంటికి వెళ్లడమూ, ఆ కుటుంబంతో పరిచయమూ పెరిగాయి. ఆరతి తండ్రి ఓ లాయర్. బామ్మ బ్లెస్సింగ్స్‌తో తనకు, ఆరతికీ మధ్య ప్రేమాయణం సాగింది. పెళ్లివరకు వచ్చేసరికి చిన్నదైన పెద్ద అవాంతరం ఒకటి త్రెటెన్ చేసింది. అది ఆరతి తనకంటే ఓ ఏడాది పెద్దది కావడమే!

ఆరతి పెద్దలకు అభ్యంతరం లేకపోయినా, వయసులో తనకంటే పెద్దదైన స్త్రీని పెళ్లాడితే వరహీనం అంటూ తనవాళ్లు ఓ పట్టాన అంగీకరించలేదు. 'సచిన్ టెండూల్కర్ భార్య అంజలి అతనికంటే అయిదేళ్లు పెద్దది. ఐశ్వర్యారాయ్ అభిషేక్ బచన్ కంటే రెండేళ్ళు పెద్దది. అలాంటి దృష్టాంతరాలు నేటి సమాజంలో ఎన్నో! పెళ్లికి కావలసింది మనసుల కలయిక కాని, వయసుల భేదం కాదు' అంటూ తాను భీష్మించుకు కూర్చోవడంతో, తనవాళ్లు ఒప్పుకోక తప్పలేదు.

వివాహమైన కొద్దినెలలకే ఆరతికి నాయిడా బదిలీ కావడంతో, తప్పనిసరి పరిస్థితులలో ఆ ఉద్యోగానికి రిజైన్ చేసింది. 'ప్రేమ' అనే పునాదిరాళ్లపైన నిర్మింపబడ్డ తమ వైవాహిక జీవితం గోదావరిపైన ఆహ్లాదకరంగా సాగిపోయే పూలనావే అయింది.

కారు హారన్‌తో ఉలిక్కిపడి గతంలోంచి ఊడిపడ్డాడు గౌతమ్. అందమైన చిన్న భవంతి. కారు పోర్టికోలో ఆగింది.

''దిగండి'' అందామె.



విస్తుపోయి చూసాడు. మందహాసం చేసిందామె-

''పరవాలేదు, దిగండి''

అతనింకా సంశయిస్తూంటే, ఆమె చొరవగా అతని మీదకు వాలి, అటు ప్రక్కనున్న కారు డోర్ తెరిచింది. అలా చేస్తూంటే ఆమె ఎదఎత్తులు సున్నితంగా అతన్ని పరామర్శించాయి. ఆమె కారు దిగడంతో అతనూ దిగక తప్పలేదు.

అతనేదో అనబోతే చొరవగా చేయి పట్టుకుని లోపలికి లాక్కుపోయిందామె. ఆమె కరస్పర్శ అతని హృదిలో అలజడి రేపింది. ట్రాన్స్‌లో వున్నట్టు ఆమె వెంట నడిచాడు.

సరాసరి అతన్ని బెడ్‌రూంకి తీసుకుపోయిందామె. వార్డ్‌రోబ్‌లోంచి నైట్‌డ్రెస్సూ, టవలూ తీసి అతనికి ఇచ్చింది.

''ఇది మా వారి డ్రెస్. మీకు సరిగా సరిపోతుంది. బాత్‌రూంకి వెళ్లి తల తుడుచుకుని తడి దుస్తులు మార్చుకోండి'' అంది.

త్రాగిన బీరంతా వర్షంలో కొట్టుకుపోవడంతో ఆ నిషా దిగిపోయి- ఇప్పుడు ఆ కోమలాంగి చర్యలతో మరో విధమైన మత్తు క్రమ్ముకుంటోంది అతన్ని.

అతను బాత్‌రూం నుంచి బయటకు వచ్చేసరికి పొగలు క్రక్కుతూన్న టీ సిద్ధంగా వుంది. అతనికి ఓ కప్పు అందించి, తాను ఓ కప్పు సిప్ చేస్తూ సోఫాలో అతని ప్రక్కన రాసుకుంటూ కూర్చుంది ఆమె. కొద్దిక్షణాలు వారిమధ్య మౌనం టచ్చాడింది.

''ఊ.. ఇప్పుడు చెప్పండి. ఇల్లాలిమీద అలిగి ఇల్లు వదిలి వచ్చేసారు కదూ?'' హఠాత్తుగా అడిగిందామె.

గుర్రుగా చూసాడు. ఆమె ఫక్కుమంది.

ఇప్పుడామె వైట్ బ్లూ కలర్ నైటీలో వుంది. పలుచటి నైటీలోంచి ఆమె పరువాలూ, అందాలూ పందెం వేసుకున్నట్టు తొంగి చూస్తూంటే.. ఆమె మీంచి చూపులు మరల్చుకోలేకపోయాడు.

అతని అవస్థను గ్రహించినదానిలా కొంటెగా నవ్విందామె. ఖాళీ కప్పులు పెట్టేసివచ్చి అతని ఎదుట నిలుచుంది. ఆమె అంత క్లోజ్‌గా నిలుచుంటే, ఆమె మేని సువాసనలూ, కురులలోని మల్లెలు- మరువాల సుగంధాలూ, అలవోకగా వీక్షించే ఆమె చూపులలోని కైపూ అతనికి మత్తెక్కించసాగాయి. ఆ సౌందర్యపు ముగ్ధ తన శరీరాన్ని తాకుతూంటే, ఆ లావణ్యపు ముగ్ధ తనపైకి వాలుతూంటే అతని ఎద రెపరెపలాడింది. మనసు మధురోహలకు తావిచ్చింది.

''మీ మగాళ్లతో వచ్చిన సమస్యే ఇది! మీకు ఏం కావాలో మీకే తెలీదు..'' అంటూ చటుక్కున అతని వొళ్లో కూర్చుని తన అధరాలతో అతని పెదవులను చుంబించింది. మునిపంటితో అతని క్రింది పెదవిని కొరికింది. కరెంట్ షాక్ కొట్టినట్టయిందతనికి. పరిస్థితిని అతను ఆకళింపు చేసుకునేలోపునే అతని వక్షానికి హత్తుకుపోయింది ఆమె. 'తాను పొరపాటు చేస్తున్నాడా? తన నిగ్రహం సడలిపోతోందా?' అని ఆలోచిస్తూ బింకం వహించబోయాడు కానీ, తన పొందుకోరుతూ మిన్నాగులా తనను అల్లుకుపోయిన ఆ అన్నులమిన్నను కాద

## టాలెంటెడ్ నమిత

**తెలుగు నుంచి తమిళ సినీ రంగానికి వెళ్లి అక్కడ సక్సెస్‌ఫుల్ స్టార్ అయింది నమిత. అయితే కేవలం అందచందాల ప్రదర్శన విషయంలోనే ఆమెకి మార్కులు పడుతున్నాయి అనేది కనిపిస్తున్న వాస్తవం. కానీ తను కేవలం సెక్సీ స్టార్‌ని కాదని, నటిగా కూడా తనంటే ఏంటో నిరూపించుకోబోతున్నానని ఘంటాపథంగా చెబుతోంది నమిత. రాబోయే కొన్ని చిత్రాల్లో నమిత పోషిస్తున్న పాత్రలు నటిగా ఆమె పూర్తిస్థాయి సత్తాని జనానికి తెలియచేస్తాయట. మరి అంత ఇదిగా నమిత చెబుతోందంటే ఆలోచించాల్సిందే!**

నడానికి మనసు రాలేదు, శరీరం సహకరించలేదు.

ఆమెను తన బిగి కౌగిట బిగించి, ఆమె అందాలను ఆర్తిగా స్పృశిస్తూ, ముద్దుల వర్షం కురిపించాడు. ఆ క్షణంలో అపురూపమైన ఆమె పొందు తప్ప ఇంకేమీ గుర్తుకు రాలేదు అతనికి. శరీరం కొలిమిలో పెట్టినట్టు కాలిపోతూంటే, ఆమెను బాహువులలో ఎత్తుకుని బెడ్ వద్దకు నడిచాడు. ఫోంబెడ్ మీద ఆమెను సున్నితంగా దొర్లించి, ఆమె వొంటిమీద వలువల్ని వొలిచేసాడు. అభ్యంతరం చెప్పలేదామె. అతని చర్యలకు పరవశంతో మత్తుగా కన్నులు మూసుకుంది. తన వంటిమీద నైటీని తీసేసి ఆమె నైటీకి జత పంపించాడు. కొండ చిలువలా ఆమెను చుట్టేసాడు.

కాటుక కన్నులతో ఆరంభించి, ఆమె ఒక్కో అవయవాన్నే చుంబిస్తూ, గోప్యంగా దాచుకున్న ఆమె అందాలను స్పృశిస్తూ, ఒంపుసొంపులను కొలుస్తూ, మత్తెక్కించే మల్లెల సౌరభాలనూ, మరులు గొలిపే మరువాల సుగంధాలనూ ఆఘ్రాణిస్తూ..ఆమె పరువంతో పరాచికాలాడాడు. ఆమె కూడా తన పొంగులతో, చిలిపి చేష్టలతో అతన్ని కవ్వించింది. ఆమె కవ్వించేకొద్దీ అతను రెచ్చిపోయాడు.

వారు తనువులు పెనవేసుకుని, మైమరచిపోయి మన్మధసామ్రాజ్యం ఏలుతూంటే...ఏవో సుందర లోకాలలో తేలిపోతూంటే..ఆనందపు లోతులకు జారిపోతుంటే..వారి మధ్యపడి నలిగిపోతూ ఊపిరాడక గిల గిల కొట్టుకుంది. గాలి..కాలం స్థంభించిపోయింది.

తమ ప్రేమానురాగాలు, దివ్యానుభూతీ పరాకాష్ఠకు చేరుకుంటూన్న తరుణంలో-ఉలిక్కిపడ్డాడు గౌతమ్.


అదే పిలుపు! తన ప్రేమసామ్రాజ్యపు 'విలన్' గొంతుక!

కసితో ఆమెను కదలకుండా తన బాహువుల్లో బలంగా బంధించబోయాడు. కానీ, చటుక్కున అతన్ని వెనక్కి త్రోసేసి మంచంమీంచి క్రిందకు వురికింది ఆమె. అతను వారిస్తూన్నా వినిపించుకోకుండా, గబగబా డ్రెస్ చేసుకుని 'పిలుపు' వినవచ్చినవైపు పరుగెత్తింది.

చిరాగ్గా లేచి దుస్తులు ధరించాడు గౌతమ్.

ఏడుస్తూన్న పసివాణ్ణి ఎత్తుకుని సముదాయిస్తూ వచ్చింది ఆమె- అందాల ఆరతి. గౌతమ్ అనుంగు అర్ధాంగి!

కోపంగా చూసాడు అతను. ''ఇందుకేనా అర్ధరాత్రి వలవేసి మరీ పట్టుకుని ఇంటికి తీసుకొచ్చావ్ నన్ను? నాకంటే ఈ లిటిల్ రాస్కెలే ఎక్కువయ్యాడా నీకు?'' అన్నాడు హాటీగా.



అతని కోపానికి, మంజులంగా నవ్వింది ఆరతి- ''మీ కోపం చూస్తూంటే ఎంత ముచ్చటగా వుందో తెలుసా?..వీడెవరండీ? మన ప్రేమ చిహ్నం. మీ ప్రతిరూపం. ఈ పసివాడితో మీకు పంతం ఏమిటీ?''

''వీడు పసివాడా? నా పాలిట విలన్. నా పడకటింటి శత్రువు. నా పెళ్లాంతో నన్ను ప్రశాంతంగా కాపురం చేసుకోనివ్వని..నివ్వని..''

- అతను మాటల కోసం తడుముకుంటూంటే కిలకిల నవ్విందామె. అతను మరింత ఉడుక్కున్నాడు.

అసలు విషయానికి వస్తే..ఆర్నెల్లక్రితం వారి ప్రేమఫలం ఉదయించాడు. అంతకు మునుపు ఎప్పుడూ భర్తనే అంటిపెట్టుకుని వుండే ఆరతికి, కొడుకు పుట్టాక వాడితోటే లోకమయిపోయింది. చివరికి రాత్రులు భర్త కౌగిట్లో అమర సుఖాలను అనుభవిస్తూన్న తరుణంలోనూ పసివాడి ఏడుపు వినిపిస్తే చాలు, భర్తను ప్రక్కకు త్రోసేసి వాడి దగ్గరకు పరుగుతీస్తుంది. వాడికి జోలపాడి, జోకొట్టి నిద్రపుచ్చేంత వరకు మళ్లీ భర్తముఖం చూడదు. దాంతో అసంతృప్తికి గురైన గౌతమ్‌కి ఆ చంటాడి మీద గుర్రు. ఆనక కోపము, అసూయా కూడా ఏర్పడ్డాయి. అదే విషయమై భార్యాభర్తల మధ్య చిన్న కీచులాట కూడా జరిగింది. ఆ పసివాడి తర్వాతే భర్తయినానని ఆమె స్పష్టం చేయడంతో అలిగి వెళ్లిపోయాడు. ఆరతి అతన్ని వెదుక్కుంటూ వెళ్లి ఇంటికి తీసుకురావడం జరిగింది.

''చూడండీ, స్త్రీకి సంతానం కలగనంతవరకూ భర్తే లోకం. తల్లి కాగానే ఆ ప్రేమను సంతానం పంచుకుంటుంది. ఆమెకు సర్వస్వమూ అవుతుంది. ప్రోటోకాల్‌లో వాడిదే ప్రథమస్థానం. దాన్ని మీరు అపార్ధం చేసుకుని కన్నవాడినే శత్రువులా భావించి, భార్యమీద అలిగి బార్లను ఆశ్రయించడం హాస్యాస్పదమవుతుంది. ప్లీజ్, అర్ధం చేసుకుంటారు కదూ?'' అందామె నచ్చజెప్పే ధోరణిలో.

అనిశ్చయంగా, తల్లి చంకనున్న చంటాడి వంక చూసాడు గౌతమ్. ఏదో అర్ధమయినవాడిలా తండ్రి వంక చూస్తూ నోరంతా తెరచుకుని బోసినవ్వులు నవ్వాడు వాడు. ఆ నవ్వు గౌతమ్ మదిని వెన్నెల సోనల్లా, మల్లెల లాస్యంలా స్వచ్ఛంగా, హాయిగా తాకింది. కోపమంతా పటాపంచలయింది అతనికి. అవ్యాజమైన ప్రేమ, అనురాగం సునామీలా పుట్టుకొచ్చాయి వాడిమీద. చంటాడు నవ్వుతూ మీదకు వురకడంతో, ఎత్తుకుని ప్రేమతో ముద్దులాడాడు.

సంతోషంతో, సంతృప్తిగా భర్త భుజం మీద తలవాల్చుకుంది ఆరతి. ఆమె తలలోని మల్లెలు-మరువాలూ గౌతమ్‌ని చూసి ఒక్కసారిగా ఫక్కుమనడంతో, కలగాపులగమైన వాటి సౌరభాలు అతన్ని ఉక్కిరిబిక్కిరి చేసాయి.

☆

## కథేమీ లేదు!

**ఆమధ్య ప్రియమణి-రాజాల ఫ్రెండ్షిప్ గురించి రకరకాల వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే రాజా తనకి కేవలం ప్రొఫెషనల్ ఫ్రెండ్ మాత్రమేనని అంతకుమించి మరేమీ కాదని కొట్టిపారేసింది ప్రియమణి. 'హైదరాబాదులో వున్నప్పుడు తరుచూ డిన్నర్లకి, పార్టీలకి కలిసి వెళ్తాం. అంతే తప్ప జనాలంతా ఊహించుకునే మరే ఇతర కథలేవీ మామధ్య లేవు. ఎవరెలా వూహించుకున్నా మేం చేసేది లేదు' అని తేల్చేసింది ప్రియమణి.**